
# మినీకథలు




డి.ఎల్.ఎస్.శాస్త్రి

రావ్ పేవ్‌మెంటుమీద నడుస్తున్నాడు నెమ్మదిగా. దూరంగా షర్టు పదిహేను రూపాయలని కేకలు వినిపిస్తున్నాయి సెకండ్‌హేండ్ కొట్లోంచి. సెకండ్‌హేండ్ నవ్వుకున్నాడు రావ్ విషాదంగా. అతని మనస్సు వెనక్కు వెళ్ళింది గతంలోకి....

అన్నయ్య తనకంటే రెండేళ్ళు పెద్ద. అన్నయ్య పేరు శేషగోపాలరావ్ అయితే తన పేరు శేషహరివర్ధనరావ్. అమ్మకి నాగేంద్రుడంటే భక్తివల్ల అలా ఇద్దరి పేర్ల లోనూ 'శేష' అని పెట్టింది. తను పుట్టిన వేళా విశేషమో. జాతకమో. ఎప్పుడూ అన్నయ్య వస్తువులే తనకి. అన్నయ్యకన్నీ కొత్తవీను. మధ్యతరగతి కుటుంబం. అన్నయ్య వాడిన బట్టలు ఇంకా చెక్కు చెదరలేదని అమ్మ తనకి కట్టబెట్టేది. అన్నయ్య ప్రేమగానే ఉండేవాడు తన కంటే ఓ క్లాసు ఎక్కువ చదివేవాడు. ఎలిమెంటరీ స్కూలు నించి ఇంజనీరింగు కాలేజీ వరకూ ఒకేస్కూలు. ఒకే కాలేజీ. ఒకే మేస్టరు దగ్గర ప్రైవేటు జంటకవుల్లాగ.

ఓసారి స్కూల్లో లాస్టియరు అన్నయ్య వాడిన మేప్ రీడింగు బుక్కు తను వాడుతున్నాడు. సోషల్ మేస్టారు అడిగితే ఇచ్చాడు "వెధవా! మీ అన్నది పాత బుక్కు తెస్తావా" అని మొహంమీదికి విసిరేశారు. స్కూల్లో అందరూ తన బట్టలని గేలిచేసేవారు. "ఒరేయ్ చిన్న శేషుగా. ఈ గళ్ళ చొక్కా మీ అన్న లాస్టియరు వేసుకున్నాడు కదురా. మొత్తంమీద ఈ శేషుగాళ్ళు డబ్బులు బలే కిట్టిస్తున్నారురా" అనేవారు. తన బుక్కులు అట్టలూడిపోయి. మాసిపోయి చిరిగిపోయి. ఊడిపోతూ ఉండేవి. అన్నయ్యవి కొత్తగా ఉండేవి. తనకి ఈర్ష్యగా వుండేది. ప్రతి పండగకి అన్నయ్యకి కొత్త బట్టలు– తనకి పాతవీను. ఎప్పుడో నాన్న దగ్గర డబ్బు వుంటే తప్ప ఇద్దరికీ కుట్టించేవాడు కాదు. తను అనేవాడు "ఈసారికి నాకు కుట్టించొచ్చుగా" అని. అమ్మ అనేది "నీకు కుట్టిస్తే పొట్టయితే తొడిగే వాళ్ళు లేరురా చిన్నిగా. వాడి వయితే నీకు సరిపోతాయి" అని. తల్లిదండ్రులే అలా అన్నప్పుడు ఊళ్ళో వాళ్ళు అనరా.

ఆఖరికి అన్నయ్య ఇంజనీరింగులో ఎలక్ట్రికల్ బ్రాంచి అయితే తనూ ఎలక్ట్రికలే. అన్నయకొన్న సెట్ స్క్వేరులు. టీస్క్వేరు ఎలక్ట్రికల్ బుక్కులు థెరేజా. కాటన్‌వే తనకీనూ. ఒకే సెట్టుని ఇద్దరూ ఆయా పీరియడ్సులో వాడేవారు. ఓ రోజు కాలేజీలో చక్రధారి పరిహాసంచేశాడు: "ఏరా చిన్న శేషుగా. అన్నీ మీ అన్నయ్య వస్తువులే వాడతావ్. రేపు మీ అన్నయ్య పెళ్ళాన్ని కూడా...." అంతే అతని మాట పూర్తవలేదు. టప్‌మని తను లెంపకాయవేశాడు. తన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

కాలేజీలో కూడా తనకి కావాలన్నట్టు అన్నీ సెకండు ప్రైజులే వచ్చేవి. రన్నింగులో. లాంగ్‌జంపులో చదువులో. కావాలని ఫస్టో. థర్డో వస్తుందని చూస్తే చస్తే వచ్చేదికాదు శాపంలాగ! మున్సిపాలిటీ ఎద్దులాగ ఠక్కుమని తనకి సెకండు వచ్చి ఆగిపోయేది. లేకపోతే ఫైనల్సు రన్నర్సు టీము అంటే సెకండేగా. స్నేహితులంతా ముద్దుగా ఎస్. హెచ్. రావ్ అనేవారు. అంటే సెకండ్‌హేండ్‌రావ్ అనిపిలిచేవారు. తన పుట్టుకలోనే వుంది. అన్నయ్య మొదటివాడు. తను రెండోవాడు.

తను ఫైనలియరు చదువుతుంటే అన్నయ్య ఎలక్ట్రిసిటీ బోర్డులో జె.ఇ.గా పనిచేస్తున్నాడు. అప్సరాదగ్గర వాళ్ళ ఆఫీసు. అప్పుడే లోను తీసుకుని ఓ స్కూటర్ కొన్నాడు అన్నయ్య. అరుణతో అన్నయ్యకి పరిచయంకూడా అప్పుడే. అరుణ యూనివర్శిటీలో చదివేది. డాబా గార్డెన్సులో ఉండేవారు వాళ్ళు. తమ ఇల్లు చినవాల్తేరులో. అన్నయ్యతో పట్లిగ్గ స్కూటరు మీద తిరిగేది అరుణ. వాళ్ళిద్దరి ప్రేమకలాపాలకి రాయబారి తను. దారిలో ఎప్పుడేనా అరుణ కనబడితే స్కూటరు ఠక్కుమని బ్రేకు వేసి "దిగరా చిన్నిగా" అని తనని దింపేసి అరుణ నెక్కించుకుని తుర్రుమనేవాడు. తను ఈసురోమని బస్సు మీద వచ్చేవాడు.

చెప్పొద్దూ అరుణ చాలా అందంగా వుంటుంది. కళ్ళు చెదిరే అందం. ముత్యాల్లాంటి పలువరుస. తెల్లని అజంతా శిల్పం. సన్నని నడుం. బిగుతైన. ఎత్తయిన ఎత్తులు. బాపు బొమ్మ. కలకలా నవ్వుతుంది. తనకే మనస్సు వశం తప్పేది అన్నయ్య పరిచయం తెలిసి కూడా. మెల్లిగా వీళ్ళ ప్రేమ పెద్దవాళ్ళ వరకూ పాకింది. జాతకాలు. కట్న కానుకలు కుదరడంతో నిశ్చితార్థం కూడా జరిపారు. కాని ఏవేవో అడ్డులు. ఆటంకాల వల్ల పెళ్ళి ఏడాదిపాటు వాయిదా పడింది. ఈ లోపులో వాళ్ళ ప్రేమ మరింత విజృంభించింది. విహారాలు ఎక్కువయ్యాయి. బీచిలో షికార్లు, సింహాచలం, భీమిలి స్కూటరు మీద షికార్లు. అరుణ కనపడగానే చుట్టుపక్కల మనుషులు వున్నారన్న ధ్యాసైనా లేకుండా గట్టిగా కౌగిలించుకునేవాడు. అరుణ కూడా బరితెగించేది. బీచిలో పెనవేసుకుని కూర్చునేవారు! పడుకోలేదు అంతే. పబ్లిగ్గా ముద్దులు. ఏదో నాగేశ్వర్రావ్ సినిమా మల్టీకలర్‌లో చూసినట్టుండేది వాళ్ళని చూస్తూంటె. రోజూ ఆఫీసు వదిలాక రావడం. గబగబా తయారవడం. అరుణ ఇంటికివెళ్ళి ఆవిడ్ని స్కూటరుమీదయెక్కించుకుని యెక్కడికో ఓ చోటుకి చెక్కేయడం. మళ్ళ రాత్రి తొమ్మిదికో పదికో అన్నయ్య దర్శనం. నిజంగా అన్నయ్య ఎంత అదృష్టవంతుడు.

ఆ రోజు రాత్రి మామూలుగా అరుణని దింపివస్తూంటే ఏదో కబురుచెప్పిందిట. ఆనందంలో అన్నయ్యకి తెలియలేదు. స్కూటరు వేగం పెంచాడు. అసలే వేగంగా డ్రైవ్ చేస్తాడు అన్నయ్య. ఎదురుగా వస్తున్న లారీని గుద్దేశాడు. ఇంటికి కబురొచ్చింది. కెజిహెచ్‌లో జాయిన్ చేశారు. ఒళ్ళంతా పచ్చడై పోయింది. తలకి పెద్ద గాయం.

[redacted]

రక్తం వెల్లువలు. అమ్మ—నాన్న వచ్చారు. అమ్మ శాపనార్థాలు పెడుతోంది అరుణని. ఆ సంబంధం మంచిదికాదని. వాళ్ళు రాత్రి వెళ్ళిపోయారు. తను హాస్పిటలులోనే వున్నాడు. కాసేపటికి అన్నయ్య కదిలాడు. సైగచేసి.నోరుపెగల్చుకొనిఅరుణఅన్నాడు అతి కష్టంమీద. తను అరుణవాళ్ళ పక్కింటికి అరుణని రమ్మని ఫోనుచేశాడు. అరుణ వచ్చింది.అన్నయ్యశక్తినంతాకూడదీసుకుని చెప్పాడు. "చిన్నీ. చిన్నప్పటినించీ నా బుక్కులు. పెన్నులు వాడావ్. నా బట్టలు కట్టుకున్నావ్. ఇప్పుడు నా భార్యనికూడా పంచుకోవాలి. నిజం. అరుణకి మూడోనెల. నాకు మాటివ్వాలి!" తను అవాక్కయిపోయాడు. "అరుణకి అన్యాయం చేయను" అన్నాడు. నోరు ఎండిపోయింది. ఏం తోచలేదు. అన్నయ్య బలవంతంగా తనచెయ్యి అరుణచెయ్యి కలిపాడు. కొద్దిసేపు తర్వాత అన్నయ్య పోయాడు.

అరుణ ఇప్పుడు తనభార్య. అమ్మ ఇష్టానికి వ్యతిరేకంగా అన్నయ్యకోసం. అరుణకోసం పెళ్ళాడాడు. తన స్వార్థంకూడా ఉందా? ఏమో? ఆ రహస్యం తనూ అరుణ దాచుకున్నారు. ఏంచేస్తారు పైకి చెప్పలేరు. లోపల దావానలం. చక్రధారి కాలేజీలో అన్నమాటలు ఎంత కరెక్టు. తనెంతతప్పు చేశాడు.అరుణకి తనుసెకండ్ హేండ్. తనకి అరుణ సెకండ్ హేండ్.

రావ్ చాలాదూరం వచ్చేశాడు. దూరంగా సెకండ్ హేండ్ షాపులోంచి కేకలు వినిపిస్తున్నాయి. వడివడిగా ఇంటికి వెళ్ళడానికి బస్స్టాపువైపు నడిచాడు. ●

# ఇఫ్ యూ వాంట్ టు లవ్ మి

## ఎస్. డి. సౌజన్య

క్రాలేజీ బ్యూటీ రెండు జడల సీత. బాపూ బొమ్మలా ఎర్రగా. బుర్రగా. అందంగా వుంటుంది! అయితే కాస్త గర్వంతో చాలా రిజర్వ్‌గా వుండటంతో. రోడ్‌సైడ్ రోమియోలకు ఆమె అన్నా. ఆమెతో వుండే తెల్ల బొచ్చు కుక్కన్నా చచ్చే భయం!

ఒక రోజు- రామూ. గోపి. కృష్ణ. ప్రసాద్ అనే మిత్రులు రెండు జడల సీతతో ఓ అరగంట సంభాషణ ఎవరుచేస్తే మిగిలినవాళ్ళు ఆ విజేతకు 'విజయా బార్'లో మంచి మందు పార్టీ యిచ్చుకునే ప్రామిస్‌లు చేసుకున్నారు!

ఒకరోజు ప్రసాద్ సీత సాయంత్రం పూట పార్కులో కూర్చునే బెంచీప్రక్కనే తిష్టవేసి ఆమెకు యింటరెస్టని తెలిసిన 'ఛేజ్' నవలలు కొత్తవి తెచ్చుకుని. సీతను పలకరించే ప్రయత్నం చేశాడు. అయితే సీత అతని ఆంతర్యమేమిటో పసిగట్టినట్టు అతన్ని పలకరించకుండా. అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయింది.

మరునాడు గోపీ. కృష్ణలు మారువేషాలు వేసుకొని ఒకరు చిలకజోస్యం చెప్పే వ్యక్తిగా. మరొకరు ఆ జోస్యం చెప్పించుకునే వ్యక్తిగా వ్యవహరిస్తూ సీత కూర్చునే బెంచిప్రక్కనే పార్కులో పాగావేశారు. గోపీ చిలుక ద్వారా చెబుతున్న జోస్యం తనపట్ల అక్షరాలా నిజమేనని కృష్ణ ఎంతో నమ్మకం కలిగేట్టు పలకసాగాడు! అయితే సీత. అలాంటి జోస్యంలో ఆసక్తి చూపక అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

ఇక మిగిలిన వాడు రాము! రాము మన సత్వ శాస్త్రం చదువుతున్న విద్యార్థి! అతనొక పథకం వేసి సీతతో అరగంటే కాక రోజూ మాట్లాడే ఏర్పాటు చేసుకున్నాడు. అతను ఈ అసాధ్యమైన పనిని ఎలా సుసాధ్యం చేసుకున్నాడో మిత్రులెవ్వరికీ అంతు పట్టలేదు! అయితే పార్టీ తీసుకుంటున్న రోజు మాత్రం జరిగిందేమిటో మిత్రులకు చెప్పాడు రాము! మిత్రులందరూ ఆశ్చర్య పోయారు.



రామూ చెప్పిన తన రహస్య పథకం యిది! సీతను రోజూ తన బొచ్చుకుక్కతో పార్కుకు వచ్చి. పెద్ద మర్రిచెట్టు క్రింద వున్న ఒకే బెంచిమీద ఒకేచోట కూర్చోవటం అలవాటు!

అందుకే రామూ తెలివిగా ఒక ఎండు చేపను తెచ్చి రహస్యంగా మర్రి చెట్టు పై కొమ్మల్లో ఒకచోట నల్ల దారంతో కట్టాడు. సీతతో వచ్చిన బొచ్చుకుక్కను ఆకర్షించడానికి మర్రిచెట్టు మొదట్లో. కాస్త వెనక కాళ్ళ మీద నిలబడితే కుక్కకి అందేట్టు చిన్న చిన్న ఎండు చేపముక్కలు గుండుసూదులతో గుచ్చి వుంచాడు!

పార్కుకి సీత కుక్కతో రాగానే. కుక్కను మామూలుగా అటూ యిటూ తిరగటానికి వదలుతుంది. కుక్కను ఆమె అలా వదలగానే. అది ఎండుచేప ముక్కల వాసనకు ఆకర్షింపబడి ఒక్కొక్క ముక్క తింటూ. చివరికి చెట్టెక్కి ఎలాగోకొమ్మల పైకి మెట్లులా ఎక్కుతూ. పెద్ద ఎండు చేపముక్కను ఆరగించింది! అయితే అది పైకి వెళ్ళటం వెళ్ళిందిగాని. దిగటం రాలేదు! అక్కడి నుంచి క్రిందికి దూకటానికి భయంవేసి "బౌ! బౌ!" అంటూ అరవసాగింది.

కాస్సేపటికి కుక్క అరుపులు మర్రి చెట్టు మీదనుంచి రావటమెలా సాధ్యమో అర్థంకాక. సీత కంగారుగా వెళ్ళి "టామీ! టామీ!" అంటూ అరవసాగింది? మర్రి చెట్టు ఎక్కడం ఆమెకు రాక యిబ్బంది పడిపోతూ. చెట్టు చుట్టూ తిరుగుతున్న సీత దగ్గరికి రాముడు. ఆపద్బాంధవుడిలా వచ్చి చెట్టెక్కి టామీనిదింపి సురక్షితంగా దాన్ని సీతకు అప్పజెప్పాడు. ఆ క్షణం నుంచి సీతా రాములు ఫ్రండ్స్ అయిపోయారు! అందుకే పై కాలేజీలోని "ఇఫ్ యు వాంట్ టు లవ్ మీ—లవ్ మై డాగ్ ఫస్ట్!" అన్న సూత్రాన్ని రామూ ఆచరణలో పెట్టాడు. ●